# కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష

## 'చలో వరంగల్' రజతోత్సవ సభకు కదిలిన గులాబీ దళం



మీర్‌పేట్‌లో మాజీమంత్రి పి.సబిత ఇంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నేతలు



హయత్‌నగర్‌లో బైక్ నడుపుతున్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

### ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 27: అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్షని ప్రజలు నమ్ముతున్నారని మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చలో వరంగల్ బయలుదేరే ముందు మీర్ పేట్ లో గులాబీ జెండాలను ఎగురవేశారు. బడంగ్ పేట్‌లో సభకు బయలుదేరుతున్న తరుణంలో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి సబితా ఇందిరా రెడ్డి మెడలో గులాబీ కండువ కప్పి ఘన స్వాగతం పలికారు. వందలాది వాహనాలలో బయలుదేరారు. వరంగల్లో నిర్వహించే రజతోత్సవాల సభకు భారీగా తరలి వెళుతున్న బీఆర్ఎస్ శ్రేణులకు, కార్యకర్తలకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మహేశ్వరం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా వరంగల్‌కు బయలుదేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అరిగోసబడుతున్న ప్రజలంతా కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలకు బలమైన నమ్మకం ఉందన్నారు. 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర కాలంలోనే రేవంత్ సర్కార్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దివాలా తీసే విధంగా చేశారని ఆమె ఆరోపించారు. రైతు బంధు ఇవ్వకుండా, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్‌ను తిట్టడమే పాలనగా భావిస్తున్నారని ఆమె మండిపడ్డారు. రాష్ట్రానికి నీళ్లు ఎలా వచ్చాయో రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. పాలన గాలికి వదిలేసి ప్రభుత్వ భూములను అమ్మడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరని ఆమె తెలిపారు. సర్కార్ పైన ఉన్న వ్యతిరేకతను తెలియజేయడానికే బీఆర్ఎస్ రజతో ఉత్సవాలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్న విషయం గమనిస్తే తెలుస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగడానికి జన బలమే అందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రామిడి రామిరెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, అర్జున్, దిండు భూపేష్ గౌడ్, జిలాల్పూర్ సునీత బాలరాజ్, విజయలక్ష్మి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి,, అర్కల భూపాల్ రెడ్డి, రజాక్, జక్కిడి ముత్యం రెడ్డి, తదితరులు ఉన్నారు.

బడంగ్ పేట్, ఏప్రిల్ 27: వరంగల్ ఎలకతుర్తిలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవాల సభకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేసి సభకు బయలుదేరారు. గుర్రం గూడా నుంచి జక్కిడి ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో బస్సులలో జనాలను తీసుకొని సభకు తరలి వెళ్లారు. ఇంటి దగ్గరే వంటలు చేసుకుని బస్సులో పెట్టుకొని వెళ్లారు.మీర్ పేట్ నుంచి అర్కల కామేష్ రెడ్డి, తీగల విక్రం రెడ్డి, జిల్లాల్పూర్ సునీత బాలరాజ్, శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో గులాబీ జెండాలని ఎగురవేసి ర్యాలీగా బయలుదేరారు. బడంగ్ పేట్ నుంచి రామిడి రామిరెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సుర్ణ గంటి అర్జున్, మామిడిపల్లి నుంచి యాతం పవన్ సుక్క శివకుమార్, తుక్కుగూడ నుంచి సల్మాన్ రాజు, లక్ష్మయ్య, రవి నాయక్ తదితరుల ఆధ్వర్యంలో, మహేశ్వరం నుంచి రాజు నాయక్, కర్రోళ్ల చంద్రయ్య, హనుమ గళ్ళ చంద్రయ్య తదితరుల ఆధ్వర్యంలో సభకు భారీగా తరలి వెళ్లారు. మహేశ్వరం నియోజకవర్గమంతా గులాబీమాయంగా తోరణాలతో నింపేసి, బస్సులలో, కారులలో, కొంతమంది ద్విచక్ర వాహనాలు పై సైతం సభకు తరలి వెళ్లారు.

**కందుకూరులో..**

ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు మండలం నుండి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సభకు వెళ్లిన వారికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో మార్కెట్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, సర్పంచులు తరలి వెళ్లారు.

## వరంగల్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

హయత్‌నగర్, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేష్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ యానాల కృష్ణా రెడ్డిల ఆధ్వర్యంలో దాదాపు 600 మంది పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హయత్ నగర్ లోని నేతాజీ కాలనీ, సూర్యనగర్ కాలనీల వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండాలను ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్ లో జరిగే సభలో నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలి వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, సింగిరెడ్డి మల్లేశ్వర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అంజలి, తన్నీరు కళాపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

### చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు



వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లేందుకు చంపాపేట డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ సీనియర్ నేత గజ్జల మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో కర్మన్ ఘాట్ క్రాంతి క్లబ్ వద్దకు పెద్ద దండై కదలి వచ్చారు. సభకు బయలుదేరేందుకు ఆ పార్టీ నేత గజ్జల మధుసూదన్ రెడ్డి గులాబీ జెండాను ఊపి తనతోపాటు పార్టీ శ్రేణులను సభకు తరలించుకు వెళ్లారు. సభకు తరలి వెళ్లన వారిలో నాయకులు చేగోని మల్లేష్ గౌడ్, బొక్క సదానంద రెడ్డి, చందు యాదవ్, ఉమామహేశ్వర్, బొంబాయి, కళ్యాణ్ చక్రవర్తి, కొత్తపేట ప్రభాకర్, ఆనగొంది జంగయ్య, రవి ముదిరాజ్, శివ గౌడ్, జగదీష్ గౌడ్ దేరంగుల శ్రీనాథ్, శాగ రోజా రెడ్డి, రమాదేవి, మాల్ పటేల్ వసంత రెడ్డి, తదితరులు ఉన్నారు.

– చంపాపేట, ఏప్రిల్ 27



సభకు వెళుతున్న కందుకూరు ఎంపీటీసీలు ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసానిరాజశేఖర్ రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, ప్రశాంత్ చారి, పార్టీ నాయకులు



మీర్‌పేట్‌లో గులాబీ జెండా ఎగరేవేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి

## రజతోత్సవ సభకు కదిలిన పాత బస్తీ



సింగరేణి కాలనీలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న సామ సుందర్ రెడ్డి, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత బస్తీ యాకుత్ పుర నియోజకవర్గం అన్ని డివిజన్ల పరిధిలో పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలను నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి ఆవిష్కరించారు. రజతోత్సవ సభకు పాతబస్తీ నుంచి వివిధ డివిజనల నుంచి తరలి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు చంపాపేట విజయ్ గార్డెన్ నుంచి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగాసామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేసీఆర్ ఇచ్చే సందేశాన్ని వినడానికి పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. . పాతబస్తీ, యాకుత్ పుర నియోజకవర్గ నుంచి 20 బస్సుల్లో, వంద కార్లలో బహిరంగ సభకు తరలి వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మైలీ కోల్ మహేందర్ యాదవ్, మెట్టు భాస్కర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, నర్సింగ్, కార్తిక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## జాతరగా తరలిన గులాబీ దండు

### డివిజన్లలో గులాబీ జెండాలు ఎగరవేసి ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



ఆజం పురాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి మహమూద్ అలీ

మలక్ పేట, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు మలక్ పేట నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మలక్ పేట నియోజకవర్గ పార్టీ కార్యాలయం ఆజంపురాలో మాజీ మంత్రి మహమూద్ అలీ, బీఆర్ఎస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆజం అలీతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, ర్యాలీని ప్రారంభించారు. అదేవిధంగా మూసారాంబాగ్ డివిజన్ లోని గడ్డి అన్నారంలో నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆజం అలీ గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఓల్డ్ మలక్ పేట డివిజన్ లో బీఆర్ఎస్ నాయకులు నల్గొండ చౌరస్తా వద్ద దివంగత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద గులాబీ జెండాను ఎగరవేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. సలీం నగర్ లోని రిలయన్స్ ట్రెండ్స్ వద్దకు వివిధ డివిజన్ల నుంచి చేరుకున్న గులాబీ శ్రేణులు, అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

**బీఆర్ఎస్ అంటేనే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు: మాజీ మంత్రి మహమూద్ అలీ**

బీఆర్ఎస్ అంటేనే తెలంగాణ అని, తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ అని మాజీ మంత్రి మహమూద్ అలీ అన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు, మళ్లీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారన్నారు. ఎల్కతుర్తి సభ చరిత్రలో నిలిచిపోనుందని, లక్షలాదిగా గులాబీ శ్రేణులు పార్టీ రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్తున్నారని ఆయన అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలన తెలంగాణను స్వర్ణయుగంగా మార్చిందని బీఆర్ఎస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆజం అలీ అన్నారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రజలను అన్ని విధాల వంచిందని, వారి మోసాలను గుర్తించిన తెలంగాణ ప్రజానీకం తిరిగి కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు మలక్ పేట నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లడం జరిగిందని మలక్ పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్ రెడ్డి తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ నాయకులు భూమేష్, చెల్లూరి రఘునందన్ రెడ్డి, శశిధర్ రావు, అభిషేకం, నూలి శ్రీధర్ రావు, సామ నవనీష్ రెడ్డి, బాబు సుదర్శన్, మాదాసు కామేష్ , వేణుగోపాల్, అమర్నాథ్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, రాజు, చుక్క కృష్ణ, లాలాజీ మహేష్ టిన్ను సింగ్, శ్రీకాంత్, నాయక్ అలీ, నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



పాత మలక్ పేట డివిజన్లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద గులాబీ జెండాను ఎగరవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు పగిళ్ల నర్సింగ్, బాబు సుదర్శన్, మాదాసు కామేష్, రాము, తదితరులు

## ఘనంగా ఇండో నేపాల్ తైక్వాండో, కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

ఆర్కే పురం, ఏప్రిల్ 27 : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 1st ఇండో- నేపాల్ ఇంటర్నేషనల్ ఓపెన్ తైక్వాండో కరాటే, కుంపు, మార్షల్ ఆర్ట్స్, చాంపియన్‌షిప్ 2025 నిర్వహించారు. ఆదివారం ఇంటర్నేషనల్ ఓపెన్ తైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి కోచ్ ఖలీల్, గజిందర్ ఆధ్వర్యంలో స్పీడ్ కిక్కింగ్ స్పీడ్ పంచింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 1000 మంది పైగా ఔత్సాహిక క్రీడాకారులు పాల్గొన్నారు. ఒకేసారి వెయ్యి మంది ఫాస్ట్ కిక్కింగ్‌లో పాల్గొనడంతో హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నమోదు చేశారు. ఈ మేరకు హైరేంజ్ ప్రతినిధులు సుమన్ పల్లె, శ్రీకాంత్ చేతుల మీదుగా రికార్డ్ పత్రాని నిర్వాహకురాలు, అమికల్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వీణా వాహిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీణ మాట్లాడుతూ.. పిల్లల్లో ఆత్మ రక్షణ పెంపొందించే విధంగా ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. లండన్‌లో జూలైలో జరిగే పోటీలకు ఇందులోని విద్యార్థులనుఎంపిక చేస్తామన్నారు. యువత చెడుదారుల వైపు అడుగులు వేయకుండా తమ ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని నిర్వాహకులు వీణ పేర్కొన్నారు. కరాటే ఒత్తిడిని తగ్గిస్తుందని శ్రీకాంత్ తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకి సుమన్ పల్లె గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత జయంత్ రెడ్డి, ఖాన్, ఖాజా అఫ్రిది, మిర్ వాసిఫ్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆ పార్టీ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తా నుంచి 50 కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు



సైదాబాద్ జీవన్ జ్యోతి సంఘం వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ఆజం అలీ, కోరుడు భూమేశ్వర్, బీఎన్ రాజు తదితరులు


# ఎల్కతుర్తికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, చిత్రంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిరి మల్లారెడ్డి తదితరులు



అక్బర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ జెండా ఎగరవేస్తున్న డివిజన్ ఇన్‌చార్జి శ్రీధర్ రెడ్డి, జగన్ గుప్తా, మోహన్ రాజ్, తదితరులు



సైదాబాద్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తున్న నగర ప్రధాన కార్యదర్శి ఆజం అలీ, మాజీ కార్పొరేటర్ స్వర్ణలతా రెడ్డి,అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 27: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవ సభకు మలక్ పేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గులాబీ జెండా గుండె కద్దుకొని రెట్టింపు ఉత్సాహంతో, తెలంగాణ సాధకుడు, జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అమూల్యమైన సందేశాన్ని వినడానికి వరంగల్ కు పయనమై వెళ్లారు. సైదాబాద్ జీవన్ జ్యోతి సంఘం ఎదుట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద , సైదాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన బీ ఆర్ఎస్ పార్టీ జెండాలను నగర ప్రధాన కార్యదర్శి ఆజం అలీ, మలక్ పేట నియోజకవర్గం ఇన్‌చార్జి తీగల అజిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరుడు భూమేశ్వర్, సీనియర్ నాయకులు ఫైబర్ టెల్ రాజు, డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షుడు కావేటి ధర్మ రాజు, లక్ష్మణ్ ఠాకూర్ లతో కలిసి జెండాలను ఎగర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు ఉద్యమంలా పోరాడి, ప్రజలు కోరుకుంటున్న విధంగా బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పని చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. రజతోత్సవ వేడుకలకు ర్యాలీగా వెళ్ళే కారులకు, బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేష్ ముదిరాజ్, విక్రమ్, శ్రీధర్, శ్రీరామ్, మధు, రమేష్ ,రమణకర్, కృష్ణ, దేవేందర్, ప్రభాకర్, సుధాకర్ ,కృష్ణమూర్తి, రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

**అక్బర్ బాగ్ డివిజన్ నుంచి ర్యాలీగా..**

బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్బర్ బాగ్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను డివిజన్ ఇన్‌చార్జి ఎం శ్రీధర్ .రెడ్డి, అధ్యక్షులు జగన్ గుప్తా, మాజీ అధ్యక్షులు మోహన్ రాజ్, సీనియర్ నాయకులు తెళ్ల మహేష్ కుమార్ హాజరై ఎగురవేశారు. అనంతరం రజతోత్సవ సభకు అక్బర్ బాగ్ డివిజన్ నుంచి భారీ సంఖ్యలో వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నితీష్, సరిత్, వెంకట్, అజయ్, ఇమ్రాన్, ప్రసాద్, నరసింహ రెడ్డి, ఉపేందర్, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**మన్సూరాబాలో..**

మన్సూరాబాద్, ఏప్రిల్ 27: వరంగల్ జిల్లా ఎల్కతుర్తి జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధి నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లాయి. మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కారు ర్యాలీతో సభకు బయలుదేరారు. సుమారు 100 కార్లతో ప్రారంభమైన ర్యాలీనీ మన్సూరాబాద్ కె.బి.ఆర్ కన్వెన్షన్ హాల్ వద్ద విఠల్ రెడ్డి ప్రారంభించారు. విఠల్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రచ్చతోత్సవ సభకు తరలి వెళ్లారన్నారు. పదహారు నెలల కాంగ్రెస్ పార్టీ పాలనకు త్వరలోనే చరమగీతం పాడటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, అనంతుల రాజిరెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అష్టలక్ష్మి ఆలయ బ్రహ్మోత్సవాలు

ఆర్కే పురం, ఏప్రిల్ 27 నేటి నుంచి మే 4 తేదీ వరకు అష్టలక్ష్మి దేవాలయంలో బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సోమ సురేష్ కుమార్, ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, కోశాధికారి అయితే అంజయ్య గుప్తా, కమిటీ సభ్యులు చిలక ఉపేందర్ రెడ్డి తెలిపారు. 28న సోమవారం తిరుచి పల్లకి సేవ, 29న లక్ష్మీనారాయణ ఇష్టి హవనం, హంస వాహన సేవ, 30న నృసింహ ఇస్తి, సూర్య ప్రభ వాహన సేవ, ఎదుర్కోలు ఉత్సవం, మే 1న హయాగ్రీవ ఇష్టి , హనుమంత్ వాహన సేవ, గరుడ వాహన సేవ, లక్ష్మీ నారాయణ కళ్యాణ మహోత్సవం, తీపోత్సవం, అశ్వవాహన సేవ, 2న వరాహ ఇష్టి , కల్పవృక్ష వాహన సేవ, మహా పూర్ణాహుతి, 4న అష్టోత్తర కళాభిషేకం, చిన్న రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**PUBLIC NOTICE**

All the General public are hereby informed that my client Sri Emmadi Narayana S/o Late Eshwaraiah, R/o H.No. 1-4-12, Nageswar Nagar Colony, Road No.2 Kothapet, Hyderabad. have entered into an Agreement of Sale to purchase the bearing H.No. 1-1-172, Plot No.76/A, admeasuring 210 Sq yards equivalent to 175.56 Sq meters in Sy.No.133, situated at Srungeri Colony Mohan Nagar, Kothapet, Hyderabad from Plot owner namely Sri JinnaAnjaiah S/o Late Jinna Shivaiah, R/o. H.No. 1-1-172, Plot No. 76/A, Srungeri Colony Mohan Nagar, Kothapet, Hyderabad have offer to sell the above said Property and my client paid huge amount of part sale consideration and intending to get the Registered sale deed by paying the total sale consideration and if anyone has got any right title, interest or possession of what- so-ever nature may place their objection along with documentary proof to the under signed with in (7) days from the date of publication of this notice failing which my client shall get the Registered sale deed in his favour and no objections shall be entertained thereafter.

**SCHEDULE OF PROPERTY**

All that part and parcel of bearing H.No. 1-1-172, Plot No.76/A, admeasuring 210 Sq yards equivalent to 175.56 Sq Meters. in Sy.No.133. situated at Srungeri Colony Mohan Nagar. Kothapet. Hyderabad and bounder by: North: Existing Road 60 wide, South: Plot No.67, East: Plot No.76/B, West: Plot No.75.

Sd/- **M/s. M. VENKAT REDDY**
Advocate
H.No. 8-8-138/C/209, Road No 19, Greenpark Colony, Kharmanghat, Ranga Reddy District, Hyderabad-500079.
**Mob: 9948294626**